TGTEL/26/A5513

వార్త దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 58 | 18 శుక్రవారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

ఫెడ్ ఎఫెక్ట్

మిశ్రమంగా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలపై ఇన్వెస్టర్లు దృష్టి పెట్టడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం మిశ్రమంగా ముగిశాయి. సెన్సెక్స్ 21.86 పాయింట్లు నష్టపోయి 74,314.59 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ,నిపుణులు తెలిపారు. ఈ స్థాయిని దాటితే 23,500 వరకు నిఫ్టీ స్థాయిల వద్ద మద్దతు లభించవచ్చని పేర్కొన్నారు.కొన్ని బడా కంపెనీల షేర్లలో కొనుగోళ్లు కనిపించాయి. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ షేర్లు నిఫ్టీలో భారీగా లాభపడ్డాయి.విస్తృత మార్కెట్లు మాత్రం బెంచ్‌మార్క్ సూచీలను మించి రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.92 శాతం పెరిగింది


2 లో

కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి

రంగంలోకి రెవెన్యూ అధికారులు

నా మీద కోపంతో రాజిరెడ్డిని

14 రోజులు జైలులో

పెట్టిండు రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం చర్యలు

సమీపంలోని ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల ఆరా

సర్వే నంబర్లు, పాత రికార్డుల సేకరణ

అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటనతో కదలిక


2 లో

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఫామ్‌హౌస్ భూములపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో నివేదికలు సిద్ధం చేస్తున్నారు.ఫామ్‌హౌస్‌కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, గతంలో ఆ భూములను సాగు చేసిన రైతుల పేర్లు, ప్రస్తుత భూ రికార్డుల వివరాలతో అధికారులు సమగ్ర నివేదికలను రూపొందిస్తున్నారు.కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనకు అనుగుణంగానే అధికారులు ఇప్పుడు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంపై దృష్టి పెట్టారు. కేసీఆర్ భూముల విస్తీర్ణం, వాటి స్వరూపంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది

రష్యా చమురు కొనవద్దని

అమెరికా అల్టిమేటం

తీవ్రంగా స్పందించిన భారత్..!


2 లో

రష్యా నుంచి చమురు, సహజవాయువు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా వంటి దేశాలకు డొనాల్డ్ ట్రంప్ (ణశీఱుశ్రీ.ఎ ఎతీబఎజూ) సర్కారు హెచ్చరికలు చేసింది. రష్యాపై ఆధారపడటం తగ్గించుకోకపోతే అసాధారణమైన ఆర్థిక ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంది. రష్యా చమురును ఇతర దేశాలు కొనుగోలు చేయకుండా కొత్త ఆంక్షలతో కూడిన బిల్లును యూఎస్ కాంగ్రెస్ ఆమోదించిన నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

అమెరికన్ కాంగ్రెస్‌లో రిపబ్లికన్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెంటల్ మాట్లాడుతూ.. 'భారత్, చైనాలకు మా సందేశం ఒక్కటే. మీ పద్ధతి మార్చుకోండి. మీకు కావాల్సిన చమురు, గ్యాస్‌ను వేరే దేశాల నుంచి కొనండి. బుజ్జగింపులు సరైన వ్యూహం కాదు' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కొత్త ఆంక్షల ద్వారా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చర్చలవైపు నెట్టి, ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. "పుతిన్, మా దగ్గర నీ నంబర్ ఉంది. ఉక్రెయిన్.. మీరు ఒంటరి కాదు" అని ఆయన అన్నారు.'లిండ్సే ఓ గ్రాహం సాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026' పేరుతో రూపొందించిన ఈ చట్టం, రష్యా అధికారులు, బ్యాంకులు, అలాగే రష్యా ఇంధనాన్ని ప్రపంచవ్యాప్తంగా రవాణా చేస్తున్న 'షాడో ఫ్లీట్' (రహస్య ట్యాంకర్ల వ్యవస్థ) పై కఠిన ఆంక్షలు విధిస్తుంది. ఈ చట్టం ప్రకారం..


2 లో

గిరిజన హాస్టళ్లలో బాలికలకు

ప్రెగ్నెన్సీ పరీక్షలు

మండిపడ్డ అభిజీత్ దీప్కే

మహారాష్ట్రలోని ర్నన్సీ పరీక్షలు నిర్వహిస్తున్నారని సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కే ఆరోపించారు. ఈ అంశంపై దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో హాస్టళ్లలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇంటినుంచ్ పరీక్షలు నిర్వహించడాన్ని ఆయన తప్పుబట్టారు. అభిజీత్ దీప్కే తాజాగా మహారాష్ట్ర, నాగ్‌పూర్‌లోని ఒక గిరిజన బాలికల హాస్టల్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడి బాలికలు హాస్టల్‌లో ఉన్న పరిస్థితులపై దీప్కేకు వివరించారు. ఒక బాలిక మాట్లాడుతూ..

మండపాల వద్ద అన్నదానం కార్యక్రమం

సంగారెడ్డి, సెప్టెంబర్ 17, వార్త దిపీక న్యూస్ :

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం మూడో రోజు పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో మహాకాల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బిఆర్ఎస్వీ నాయకుడు అఖిల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడికి పుష్పాలు, పత్రి సమర్పించి, గణపతి పూజలో పాల్గొన్నారు. అనంతరం గణనాథుడికి అలంకరణ, పుష్పార్చన, హారతి నిర్వహించి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గణపతి స్వామివారికి మోదకం, లడ్డూలు, పండ్లు తదితర నైవేద్యాలను సమర్పించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అఖిల్ ఆకాంక్షించారు. అనంతరం మండపం వద్ద భక్తులతో కలిసి హారతిలో పాల్గొన్నారు. మహంకాల్ యూత్ సభ్యులు అఖిల్ ను సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో శివ పంతులు, సూరజ్, చిన్న, అభిలాష్, రోహిత్, శ్రీకాంత్, వంశీ, గన్ని, సాయి, పాల్గొన్నారు.



చంద్రశేఖరన్ పునర్నియామకం చట్టవిరుద్ధం: టాటా సన్స్ బోర్డుకు టాటా ట్రస్ట్స్ షాక్

చంద్రశేఖరన్ పునర్నియామకంపై టాటా సన్స్ బోర్డు తీర్మానాన్ని తిరస్కరించిన టాటా ట్రస్ట్స్

ఈ తీర్మానం చట్ట ప్రకారం చెల్లదని,

న్యాయబద్ధం కాదని స్పష్టీకరణ

ట్రస్ట్ నామినీ డైరెక్టర్ నోయెల్ టాటా తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు

నాయకత్వ మార్పు ప్రక్రియ జరగాల్సిందేనని తేల్చిచెప్పిన టాటా ట్రస్ట్స్



TGTEL/26/A5513
వార్త దీపిక

కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి.. రంగంలోకి రెవెన్యూ అధికారులు

కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం చర్యలు

సమీపంలోని ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల ఆరా

సర్వే నంబర్లు, పాత రికార్డుల సేకరణ

అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటనతో కదలిక

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఫామ్‌హౌస్ భూములపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో నివేదికలు సిద్ధం చేస్తున్నారు.ఫామ్‌హౌస్‌కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, గతంలో ఆ భూములను సాగు చేసిన రైతుల పేర్లు, ప్రస్తుత భూ రికార్డుల వివరాలతో అధికారులు సమగ్ర నివేదికలను రూపొందిస్తున్నారు.కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనకు అనుగుణంగానే అధికారులు ఇప్పుడు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంపై దృష్టి పెట్టారు. కేసీఆర్ భూముల విస్తీర్ణం, వాటి స్వరూపంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది

రష్యా చమురు కొనవద్దని అమెరికా అల్టిమేటం. తీవ్రంగా స్పందించిన భారత్..!

రష్యా నుంచి అత్యధికంగా చమురు, గ్యాస్ దిగుమతి చేసుకుంటున్న మొదటి ఐదు దేశాలపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారాన్ని అమెరికా అధ్యక్షుడికి కట్టబెడుతుంది. ఈ జాబితాలో భారత్, చైనాలు ప్రధానంగా ఉన్నాయి.అయితే రష్యా గ్యాస్ ఎగుమతుల్లో 15 శాతం కంటే తక్కువ దిగుమతి చేసుకుంటూ వాటిని తగ్గించడానికి గణనీయమైన చర్యలు తీసుకున్న దేశాలకు మినహాయింపు ఇచ్చారు. ఈ బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభలో 262-159 ఓట్ల తేడాతో ఆమోదం లభించింది. ప్రస్తుతం ఇది అధ్యక్షుడు ట్రంప్ సంతకం కోసం వేచి ఉంది. అమెరికా హెచ్చరికలపై భారత ప్రభుత్వం తీవ్రంగా, స్పష్టంగా స్పందించింది. తమ దేశ ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నామని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వివిధ దేశాల నుంచి ఇంధన సరఫరాలను కొనసాగిస్తామని స్పష్టంచేసింది.అమెరికా తీసుకుంటున్న ఇలాంటి చర్యలు ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీస్తాయని తాము ముందుగానే వాషింగ్టన్‌ను హెచ్చరించినట్లు న్యూఢిల్లీ పేర్కొంది. ఈ బిల్లు ఆమోదాన్ని గమనించామని, దీనివల్ల ద్వైపాక్షిక సంబంధాలపై, అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై పడే ప్రభావం గురించి గత కొన్ని నెలలుగా అమెరికన్ అధికారులతో జరిగిన చర్చల్లో చాలా స్పష్టంగా వివరించామని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారత వాణిజ్య, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కూడా ఆ ప్రకటనలో ప్రభుత్వం స్పష్టంచేసింది.దేశంలోని వాణిజ్య, పారిశ్రామిక సంస్థలతో కలిసి ఈ చట్టంవల్ల కలిగే పరిణామాలను ఎదుర్కొంటామని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. తమ భారీ జనాభా, ఆర్థిక వ్యవస్థ అవసరాల దృష్ట్యా సురక్షితమైన, సరసమైన, నమ్మకమైన ఇంధన సరఫరాలు అత్యవసరమని భారత్ తన వైఖరిని తెలియజేసింది.

ఫెడ్ ఎఫెక్ట్.. మిశ్రమంగా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

21.86 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

53 పాయింట్లు లాభపడిన నిఫ్టీ

మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీల్లో లాభాలు

రియల్టీ, ఆటో, మెటల్ షేర్లలో కొనుగోళ్లు

బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి

ఫెడ్ నిర్ణయం తర్వాత రూపాయిపై ఒత్తిడి

ఉండొచ్చన్న నిపుణులు

నిఫ్టీ స్మాల్‌క్యాప్ 0.76 శాతం లాభపడింది. రియల్టీ, ఆటో, మెటల్ రంగాల షేర్లలో కొనుగోళ్లు జోరుగా సాగాయి. మరోవైపు బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీలు నష్టపోయాయి.

అమెరికా ఫెడరల్ రిజర్వ్ విధాన నిర్ణయం ప్రభావాన్ని ఇన్వెస్టర్లు అంచనా వేయడంతో మార్కెట్లు ఒక పరిమిత శ్రేణిలో కదిలాయని నిపుణులు తెలిపారు. అదే సమయంలో వివిధ రంగాల షేర్లలో కదలికలు మార్కెట్ గమనాన్ని ప్రభావితం చేశాయని చెప్పారు.మరోవైపు అమెరికా ఫెడ్ నిర్ణయం తర్వాత రూపాయి మరింత ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేశారు. డాలర్‌తో రూపాయి విలువ 96 స్థాయిని దాటే అవకాశం ఉందన్నారు. డాలర్-రూపాయి మారకంలో 96.25 వద్ద తక్షణ నిరోధం ఉందని, 95.40-95.75 మధ్య మద్దతు లభించవచ్చని విశ్లేషించారు.

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా, బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

వార్త దీపిక న్యూస్ :

మేడ్చల్ జిల్లా గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంభీపూర్ రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమాలు, ప్రజల ఐక్యత, త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గిరిజన హాస్టళ్లలో బాలికలకు ప్రెగ్నెన్సీ పరీక్షలు.. మండిపడ్డ అభిజీత్ దీప్కే

ఈ సందర్భంగా అక్కడి బాలికలు హాస్టల్‌లో ఉన్న పరిస్థితులపై దీప్కేకు వివరించారు. ఒక బాలిక మాట్లాడుతూ.. తాను ఇంటి నుంచి సెలవుల తర్వాత హాస్టల్‌కు రాగానే తమ మేడమ్ ప్రెగ్నెన్సీ పరీక్ష కోసం తనను ఆస్పత్రికి పంపించిందని వివరించారు. మేడమ్ సూచన మేరకు తన సోదరుడితో కలిసి ప్రెగ్నెన్సీ పరీక్ష కోసం హాస్పిటల్‌కు పంపించిందన్నారు. అక్కడ పరీక్ష కోసం అందరూ పెళ్లైన మహిళలే ఉన్నారని, వాళ్లంతా తనను తప్పుగా చూశారని ఆ బాలిక ఆవేదన వ్యక్తం చేసింది. మరో విద్యార్థిని కూడా ఇదే తరహా ఫిర్యాదు చేసింది.తాను హాస్టల్‌లో చేరగానే తనను కూడా ప్రెగ్నెన్సీ పరీక్ష కోసం పంపించారని ఆవేదన వ్యక్తం చేసింది. బాలికలు సెలవుల్లో ఇంటికి వెళ్లొచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికీ ఇలా ప్రెగ్నెన్సీ పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి అని పలువురు విద్యార్థినులు తెలిపారు. దీంతో ఈ అంశంపై అభిజీత్ దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ గిరిజన హాస్టళ్లలోని విద్యార్థినులకు ఇలా గర్భస్థ పరీక్షలు నిర్వహించడం ఏంటని దీప్కే ప్రశ్నించారు. మహారాష్ట్రలోని మంత్రులు, ఎమ్మెల్యేలు తమ కూతుళ్లకు కూడా ఇలా ప్రెగ్నెన్సీ పరీక్షలు నిర్వహిస్తారా అని దీప్కే ప్రశ్నించారు.అలాగే, 150 మంది ఉండే హాస్టళ్లలో రెండు, మూడు వాష్‌రూమ్‌లు మాత్రమే ఉన్నాయన్నారు. విద్యార్థినులు పడుకోవడానికి సరైన బెడ్స్ కూడా లేవన్నారు. హాస్టళ్లలో సరైన మౌలిక వసతులు కూడా లేవన్నారు. ఇలాంటి హాస్టళ్లలో ప్రజా ప్రతినిధులు తమ పిల్లల్ని చదివిస్తారా అని ప్రశ్నించారు.

చైనా నుంచి బయటకు వెళ్లడం ఇక అంత ఈజీ కాదు.. కొత్త రూల్స్‌తో షాక్!

చైనాలో కొత్త నిష్క్రమణ ఆంక్షలు అమల్లోకి

పౌరులు, విదేశీయుల ప్రయాణంపై అధికారులకు విస్తృత అధికారాలు

జాతీయ భద్రత పేరుతో ఆంక్షలు విధించే అవకాశం

నిబంధనలపై హెచ్‌ఆర్‌డబ్ల్యూ తీవ్ర ఆందోళన

విదేశీయులపైనా గతంలో ఆంక్షలు విధించిన ఉదాహరణలు

ద

అన్నది అధికారులు తమ ఇష్టానుసారం నిర్ణయించే పరిస్థితి ఏర్పడుతోందని ఆమె అన్నారు. మానవ హక్కుల కార్యకర్తలు, కొన్ని మైనారిటీ వర్గాల అంతర్జాతీయ ప్రయాణాలపై ఇప్పటికే చైనా అధికారులు నిఘా, ఆంక్షలు పెంచారని తెలిపారు.విదేశీయులపైనా ఇదే పరిస్థితి ఉండొచ్చని హెచ్‌ఆర్‌డబ్ల్యూ హెచ్చరించింది. 2025 జులైలో ఓ అమెరికా ప్రభుత్వ ఉద్యోగి, వెల్స్ ఫార్గో బ్యాంక్ అధికారి చైనా నుంచి బయటకు వెళ్లకుండా అధికారులు అడ్డుకున్నారని పేర్కొంది. వారిపై ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు కాలేదని తెలిపింది.చైనా గత దశాబ్దంలో దేశం విడిచి వెళ్లే విషయంలో ఆంక్షలను క్రమంగా పెంచిందని హెచ్‌ఆర్‌డబ్ల్యూ పేర్కొంది. ముఖ్యంగా మతపరమైన మైనారిటీలు, మానవ హక్కుల కార్యకర్తలపై ప్రయాణ పరిమితులు పెరిగాయని తెలిపింది. 2016లో జిన్‌జియాంగ్ అధికారులు గతంలో జారీ చేసిన పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్న తర్వాత మైనారిటీ ఉయ్ గర్ ముస్లింల విదేశీ ప్రయాణంపై ఆంక్షలు మరింత తీవ్రమయ్యాయని చెప్పింది.కొత్త నిబంధనలు భావ వ్యక్తీకరణ, విద్యా స్వేచ్ఛపై కూడా ప్రభావం చూపొచ్చని హెచ్‌ఆర్‌డబ్ల్యూ ఆందోళన వ్యక్తం చేసింది. దేశం విడిచి వెళ్లకుండా అడ్డుకుంటారనే భయంతో చైనా పౌరులు, విదేశీయులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో వెనుకడుగు వేసే అవకాశం ఉందని పేర్కొంది.

చంద్రశేఖరన్ పునర్నియామకం చట్టవిరుద్ధం: టాటా సన్స్ బోర్డుకు టాటా ట్రస్ట్స్ షాక్

టాటా గ్రూప్‌లో నాయకత్వ మార్పు వ్యవహారం కీలక మలుపు తిరిగింది. టాటా సన్స్ చైర్మన్‌గా ఎన్. చంద్రశేఖరన్ పునర్‌నియామకం కోసం బోర్డు చేసిన తీర్మానాన్ని టాటా ట్రస్ట్స్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ తీర్మానం చట్టపరంగా చెల్లదని స్పష్టం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. దీనితో టాటా సన్స్ బోర్డుకు, మెజారిటీ వాటాదారు అయిన టాటా ట్రస్ట్స్‌కు మధ్య ఉన్న విభేదాలు బహిర్గతమయ్యాయి.చంద్రశేఖరన్ ప్రస్తుత పదవీకాలం 2027 ఫిబ్రవరి 20తో ముగియనుంది. ఈ నేపథ్యంలో, తాను మళ్లీ చైర్మన్ పదవికి పోటీపడనని ఆగస్టు 12న చంద్రశేఖరన్ స్వయంగా బోర్డుకు తెలియజేశారు. ఆయన నిర్ణయాన్ని ఆమోదించిన టాటా ట్రస్ట్స్, కొత్త చైర్మన్‌ను ఎంపిక చేయడానికి సెలక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలని మరుసటి రోజే టాటా సన్స్‌కు సూచించింది.అయితే, గురువారం జరిగిన బోర్డు సమావేశంలో చంద్రశేఖరన్‌ను తిరిగి నియమించాలంటూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. నలుగురు డైరెక్టర్లు దీనికి అనుకూలంగా ఓటు వేయగా, ట్రస్ట్ నామినీ డైరెక్టర్ అయిన నోయెల్ టాటా ఈ ప్రతిపాదనను వీటో హక్కుతో వ్యతిరేకించారు.కంపెనీ నిబంధనల (ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్) ప్రకారం, చైర్మన్ నియామకానికి లేదా పునర్‌నియామకానికి ట్రస్ట్ నామినీ డైరెక్టర్లందరి మద్దతు తప్పనిసరి. నోయెల్ టాటా వ్యతిరేకంగా ఓటు వేసినందున ఈ తీర్మానానికి చట్టబద్ధత లేదని టాటా ట్రస్ట్స్ వాదిస్తోంది. ఈ వాదనకు మద్దతుగా భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.వై. చంద్రచూడ్ ఇచ్చిన న్యాయసలహాను కూడా నోయెల్ టాటా బోర్డు ముందు ఉంచారు. అయితే, బోర్డు దానిని పరిగణనలోకి తీసుకోలేదని తెలిసింది. నాయకత్వ మార్పు ప్రణాళిక ప్రకారమే జరగాలని, తమ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని టాటా ట్రస్ట్స్ స్పష్టం చేసింది.

స్మార్ట్ రేషన్ కార్డులతో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి... బండి రమేష్

వార్త దీపిక న్యూస్ :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బాలానగర్ డివిజన్‌లోని మధుమోహన్ రేషన్ షాప్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ కళ్యాణ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటోంది అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్‌తో పాటు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత పారదర్శకంగా, సులభంగా అందే అవకాశం ఉంటుందనీ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ-బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,బాలానగర్ డివిజన్ అధ్యక్షులు శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ పటేల్, రామ్మోహన్ రావు, శివ, ప్రసన్నకుమార్, మహేందర్, ప్రకాష్ ముదిరాజ్, క్రాంతి, ముస్తఫా,రాము, పాల్గొనరావు, చందర్రావు, రమణ, సాయిభరతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

నా మీద కోపంతో రాజిరెడ్డిని 14 రోజులు జైలులో పెట్టిండు.. రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

కటీఆర్‌కు అండగా ఉన్నడని చెప్పి అబ్బాడి అనిల్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక సీఎం రేవంత్ రెడ్డి అరెస్ట్ చేసే ప్రయత్నం చేసిండని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. అబ్బాడి అనిల్ రెడ్డి అనే తమ్ముడు మా పార్టీలో పనిచేస్తడు. రెడ్లకులంలో పుట్టిండు.. మా పార్టే నేను కాదంటలేను. కానీ పేదవాడు ఆస్తిపాస్తులు పెద్దగా ఏం లేవు. అయితే ఇదెప్పుడు ఏండ్లుగా వాళ్లు సాగుచేసుకుంటున్న భూమిని రెండెకరాలు ఎప్పటి నుంచో మోఖాలో ఉన్నడని చెప్పి అధికారులు పంచనామా చేసి పట్టా ఇచ్చిర్రు. ఈ పిలగాడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉన్నడు.. బీఆర్ఎస్ పార్టీలో తిరుగుతున్నడు కేటీఆర్‌కు అండగా ఉన్నడని చెప్పి ఈయనను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక అరెస్ట్ చేసే ప్రయత్నం చేసిండన్నారు.ఎన్నికల ప్రచారం చూడండిఅనిల్ రెడ్డి దొరకకపోతే ఈయన బాబాయి అబ్బాడి రాజిరెడ్డి.. ఆయనకు పాపం గుండె జబ్బుంది. ఆ రాజిరెడ్డి పేద కుటుంబం.. 30 గుంటలు పట్టా.. నా మీద కోపంతో ఆయనను తీసుకెళ్లి 14 రోజులు జైలులో పెట్టిండని కేటీఆర్ మండిపడ్డారు. ఎంత దిగజారుడు రాజకీయమంటే బొల్లి రామ్మోహన్ అని మా నాయకుడు ఒకాయన ఉన్నడు.. ఆయనేదో కబ్జా పెట్టిండని ముఖ్యమంత్రి ఆరోపణ చేస్తడు.. ఈ రామ్మోహన్‌కు నేను ఫోన్ చేసిన.. ఏందయ్యా ముఖ్యమంత్రి ఏం మాట్లాడుతున్నడంటే.. ఆయన స్పష్టంగా చెప్పిండు.. 2007లో అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వముంది.. డాక్యుమెంట్ నంబర్ 7289 2007లో డిసెంబర్ 12న ఈ రామ్మోహన్ అనే వ్యక్తి కొనుగోలు చేసి అప్పుడు రిజిస్టర్ చేసుకున్నడు. మా ప్రభుత్వం వచ్చినంక ఏం జరుగలేదు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన భూమిని ఆక్రమిత భూమి, కబ్జా భూమి అని అంటున్నడు.. ముఖ్యమంత్రికి తెలివితక్కువోడు ఎవడో చెప్పినట్టున్నడన్నారు.రాజకీయ వార్తలు చదవండిఆ రైతులకిచ్చిన భూములన్నీ కబ్జా భూములు అంటడు..వీర్నపల్లి మండలంలో రంగం పేట అనే ఒక ఊరు ఉంటది. ఈ మండలంలో రైతులకు మొత్తం మేం పోడుపట్టాలిచ్చినం. వారు కబ్జాల్లో ఉంటే ఆ పట్టాలు ఆ గిరిజన రైతులకిస్తే.. ఇవాళ ముఖ్యమంత్రి ఆ రైతులకిచ్చిన భూములన్నీ కబ్జా భూములు అని మాట్లాడుతున్నడు.. సిరిసిల్ల పట్టణంలోకమ్యూనిస్టుల కాలంలో ఇది వరకు రాయిని చెరువు అని ఉంటుండే. సిరిసిల్ల సగం పట్టణం రాయిని చెరువే. ఆ చెరువునే ఆనాడు కమ్యూనిస్టులే సీహెచ్ రాజేశ్వర్ రావు ఆ చెరువునే ఎండిపోతే అందులో పట్టాలు కొట్టి కార్మికులకు 60 గజాలు, 70 గజాలు చొప్పున కార్మికులకు ప్లాట్లు పంచిర్రు. వాటిని మా ప్రభుత్వం వచ్చినంక రెగ్యులరైజ్ చేసింది.. దాన్ని ఇయ్యాళ్ల ముఖ్యమంత్రి కబ్జా అంటడు. మేం జీవో నంబ్ 58,59 కింద పట్టాలిస్తే అది కబ్జానట.సిరిసిల్ల పట్టణం పెద్దూరు, సర్దాపూర్, బాబాజీ కాలనీ జగ్గారావుపల్లి అనే ఊరు ఉంటది. అక్కడ 90 శాతం ప్రభుత్వ భూమే ఉంటది. పేరుకు రికార్డులో ప్రభుత్వ భూమే .. కానీ అక్కడ ఎప్పటి నుంచో సాగు చేసుకుంటున్నరు.. పట్టణం పక్కనే ఉంది కాబట్టి ఇండ్లు కట్టుకుంటున్నరు.. కాబట్టి పట్టణం పెరిగిపోతయి.. ఇయ్యాళ్ల అవన్నీ కబ్జా అని ముఖ్యమంత్రి ఆరోపణ. అంటే ఎంత అసమగ్రంగా ఎంత సిల్లీగా ఎంత చిల్లరగా ఈ ప్రభుత్వం నడస్తుందనేందుకు మీకొక నాలుగైదు ఉదాహరణలు చెప్పానన్నారు

తెలంగాణ చరిత్ర ప్రపంచానికే ఆదర్శం

బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

జనం కోసం ప్రతినిధి కూకట్పల్లి



తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ భూదేవి హిల్స్ కాలనీలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందినటువంటి రోజు సెప్టెంబర్ 17 వ రోజు అన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశంలో స్వాతంత్రం వచ్చి దేశ ప్రజలందరూ సంబరాలు జరుపుకుంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిజామాధీనంలో బందీలైన పరిస్థితి అన్నారు. అలాంటి పరిస్థితుల్లో అప్పటి భారత హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం నవాబ్ మెడలు వంచి 1948 సెప్టెంబర్ 17న తెలంగాణను భారత్ లో అంతర్భాగం చేసి ప్రజలకు విముక్తి కల్పించి స్వేచ్ఛ వాయువులను అందించారు అన్నారు. అందుకే తెలంగాణ చరిత్ర ప్రపంచానికే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, తెలంగాణ అభిమానులు పాల్గొన్నారు.

కూకట్పల్లిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు...

జనం కోసంప్రతినిధి కూకట్పల్లి

తెలంగాణ వియోచన దినోత్సవం సందర్భంగా కూకట్పల్లిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర జాతీయ జెండా కార్యక్రమశీలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, నాయినేని తులసిరావు, సిహెచ్ ప్రభాకర్, మర్యాద అశోక్, మహేష్, నరసింహ గౌడ్, పవన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కూకట్పల్లిలో వినాయక మండపాల వద్ద పూజలు చేసిన నాయినేని తులసి రావు...

వార్త దీపిక న్యూస్ :

కూకట్పల్లి డివిజన్లోగణేష్ నవరాత్రుల సందర్భంగా కూకట్పల్లి రామాలయం దగ్గర, చాకలి బస్తి, సంగీత నగర్ తదితర ప్రాంతాలలో గల మండపాల వద్ద బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామాలయం కమిటీ మాజీ చైర్మన్ నాయిని తులసిరావు పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.



TGTEL/26/A5513 వార్త దీపిక

నూతన మంజీరా వాటర్ పైప్‌లైన్ ప్రారంభం

ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్, సెప్టెంబర్ 17, వార్త దీపిక న్యూస్ :

ప్రజలకు స్వచ్ఛమైన, తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఝరాసంగం మండలం గుంతమర్పల్లి గ్రామంలో డిఎంఎఫ్ టి నిధులు రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన నూతన మంజీరా మంచినీటి పైప్‌లైన్‌ను స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గుంతమర్పల్లి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యకు పరిష్కారం చూపేలా గ్రామ సర్పంచ్ ప్రియాంక నరసింహ గౌడ్ కృషితో నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మండలాల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, తట్టు నారాయణ, రవీందర్, గ్రామ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం..!

పాదయాత్ర కు ఘన స్వాగతం..!

కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర

హైకోర్టు అడ్వకేట్ వెంకటేశ్వర్లకు ఘన సన్మానం

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి, సెప్టెంబర్ 17, వార్త దీపిక న్యూస్ :

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని దేశ ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు వెంకటేశ్వర్లు పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. దేశం కోసం రాహుల్ కుటుంబం చేసిన త్యాగాలను సామాన్య ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర చేపట్టడం గొప్ప విషయం. దేశ ప్రజలు సంతోషంగా, సంక్షేమంగా ఉండాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావడమే లక్ష్యంగా ఇప్పటికే 4 రాష్ట్రాల్లో 1590 కిలోమీటర్లు నడిచి వేలాది మందిని స్వయంగా కలిశారు. కాశ్మీర్ కు చేరుకునే వరకు లక్షల మందిని కలుస్తారు. పాదయాత్ర పూర్తికాగానే వెంకటేశ్వర్లును తీసుకెళ్లి స్వయంగా నేనే రాహుల్ గాంధీని కల్పిస్తానని హామిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి కావాలనే ఆకాంక్షతో ఒంగోలుకు చెందిన ఏపీ హైకోర్టు అడ్వకేట్ వెంకటేశ్వర్లు చేపట్టిన పాదయాత్ర గురువారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాదయాత్రకు స్వాగతం పలికి, పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నది దేశం లోని సామాన్య ప్రజలందరి అభిప్రాయమని, అదే వెంకటేశ్వర్లు పాదయాత్ర లో సైతం వ్యక్తం అవుతుందని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. వెంకటేశ్వర్లు ఇప్పటివరకు నాలుగు రాష్ట్రాల మీదుగా సుమారు 1,590 కిలోమీటర్ల మేర పాదయాత్ర పూర్తి చేశారని తెలిపారు. తన ప్రయాణంలో భాగంగా హోటళ్లు, రహదారుల వెంట ఉన్న టీ స్టాళ్లు, పొలాలు, పరిశ్రమలు తదితర ప్రాంతాల్లో సామాన్య ప్రజలను కలుసుకుంటూ వారి అభిప్రాయాలను సేకరిస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు సుమారు 30 వేల మందిని కలిసిన వెంకటేశ్వర్లు తన పాదయాత్ర అనుభవాలను తనతో పంచుకున్నారని జగ్గారెడ్డి తెలిపారు. దేశ ప్రజలతో మాట్లాడినప్పుడు రాహుల్ గాంధీ ప్రధాని కావాలనే అభిప్రాయం వ్యక్తమవుతోందని వెంకటేశ్వర్లు చెప్పారని అన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన ఈ పాదయాత్ర మొత్తం సుమారు 4,500 కిలోమీటర్ల మేర కొనసాగుతుందని, ఈ ప్రయాణంలో రెండు లక్షలకు పైగా ప్రజలను కలుసుకుని వారి అభిప్రాయాలను సేకరించనున్నట్లు జగ్గారెడ్డి వివరించారు. దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలు, దేశం కోసం ఆయన కుటుంబం చేసిన త్యాగాలను ప్రజలకు వివరిస్తూ వెంకటేశ్వర్లు ఈ పాదయాత్ర కొనసాగిస్తున్నారని తెలిపారు. దేశ ప్రజలు సంతోషంగా, సంక్షేమంగా ఉండాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తూ ఆయన ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని చేపట్టారని పేర్కొన్నారు.



ఎటిసి సెంటర్ ను అకస్మిక తనిఖీ

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ సెప్టెంబర్ 17, వార్త దీపిక న్యూస్ :

ఏటీసీ నైపుణ్య ఆధారిత విద్యతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూర్ పట్టణంలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఆయన సందర్శించరు.ఈ సందర్భంగా అక్కడ విద్యార్థులతో మాట్లాడారు. వివిధ కోర్సులలో శిక్షణ ఎలా కొనసాగుతుంది. బోధనా విధానం ఎలా ఉంది, విద్యార్థులకు ఎదురవుతున్న ఇబ్బందులు ఏంటి అనే అంశాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు. వారి అభిప్రాయం తెలుసుకున్నారు. అనంతరం ఆయన ఏటీసీలో కొనసాగుతున్న సాంకేతిక విద్య ద్వారా శిక్షణ పొందిన వారికి వివిధ రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే వివరించారు. కేవలం సర్టిఫికెట్ కోసమే కాకుండా శిక్షణలో నేర్చుకునే నైపుణ్యాలను ఆచరణలో పెట్టాలని విద్యార్థులకు సూచించారు.





గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

తాండూర్, సెప్టెంబర్ 17, వార్త దీపిక న్యూస్ :

త్వరలో పట్టణంలో జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమానికి ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించేందుకు చేపట్టావలసిన ఏర్పాట్లపై అధికారులు ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం ఎమ్మెల్యే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని శాఖలు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గణేష్ నిమజ్జనాన్ని విజయవంతంగా నిర్వహించాలని నిమజ్జనా మార్గం ట్రాఫిక్ నియంత్రణ విద్యుత్ సౌకర్యం పారిశుధ్యం తాగునీరు వైద్య సదుపాయాలు క్రేన్లు పోలీసు బందోబస్తు అన్ని అంశాలపై మాట్లాడారు. ఉత్సవాలు ఎంత ఘనంగా నిర్వహించుకున్నా నిమజ్జన కార్యక్రమంలో అంతే జాగ్రత్తలు తీసుకోవాలి భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం పట్టణంలోని వివిధ కుడలిల్లో వెలిసినటువంటి వినాయక మండపాలను సందర్శించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు హిందూ ఉత్సవ సమితి సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

రాబోయే రెండేళ్లలో వైద్య రంగంలో దేశంలోనే అగ్రస్థానం

మెడికల్ కళాశాల ప్రారంభం

మంత్రి దామోదర్ రాజనర్సింహా









సంగారెడ్డి, సెప్టెంబర్ 17, వార్త దీపిక న్యూస్ :

రాబోయే రెండేళ్లలో సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాలను వైద్య విద్య, వైద్య సేవలు, మౌలిక వసతుల పరంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. గురువారం సంగారెడ్డి మెడికల్ కళాశాల ప్రాంగణంలో హెటిరో ఫౌండేషన్ సౌజన్యంతో రూ.1.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన బాస్కెట్‌బాల్, క్రికెట్, కబడ్డీ కోర్టులు, ఓపెన్ క్రికెట్ గ్రౌండ్‌ను టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం వైద్య విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. మెడికల్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన విద్యార్థుల ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. వైద్య విద్యార్థులు ,చదువులో9 మంచి ర్యాంకులు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే వైద్యం, విద్య, సాధికారత, సామాజిక భద్రత వంటి రంగాలకు9 ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన వైద్య సదుపాయాలతో ఆసుపత్రుల నిర్మాణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రూ.500 కోట్ల వ్యయంతో ఆధునిక సౌకర్యాలు కలిగిన ఆసుపత్రుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మెరుగైన వైద్య సేవలు, ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా తెలంగాణను వైద్య రంగంలో దేశంలోనే ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులో వైద్యులుగా ఉన్నత స్థాయికి ఎదిగినప్పటికీ సమాజం పట్ల బాధ్యతను మరువరాదని మంత్రి అన్నారు. చదువుతో పాటు క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వాలు, నాయకత్వాలు శాశ్వతం కావని, ప్రజలకు నిరంతరం సేవలందించేలా వ్యవస్థలను బలోపేతం చేయడమే ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. వైద్య విద్య పూర్తయిన అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని విద్యార్థులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావచ్చని, సమాజ సేవ ద్వారా మంచి గుర్తింపు పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్, సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను మంత్రి పంపిణీ చేశారు. సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 700 మంది రోగులకు నెలకు ఒక కిట్ చొప్పున వరుసగా 6 నెలల పాటు ఉచితంగా పోషకాహార కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు . క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకులు, ఇతర సంస్థల సహకారం అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాశరావు, ఆర్డీఓ రాజేందర్, హేటిరో ఫౌండేషన్ ప్రతినిధి సుధాకర్, మెడికల్ కళాశాల విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కందనెల్లి తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

తాండూర్ సెప్టెంబర్ 17, వార్త దీపిక న్యూస్ :

గిరిజన సంక్షేమం తాండల అభివృద్ధి గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రస్తావించారు. పెద్దెముల్ మండల్ కందనెల్లి. తండాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత గిరిజనుల కోసం ప్రత్యేకంగా పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. తండాలకు గ్రామ పంచాయతీలుగా మార్చడం గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలను ఆయన గుర్తు చేశారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

ఘనంగా ప్రజపాలన దినోత్సవం





సంగారెడ్డి, సెప్టెంబర్ 17, వార్త దిపీక న్యూస్ :

ప్రజా పాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అధిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజర య్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన వారు వాటి ప్రయోజనాలను పొందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతకుముందు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగా లను స్మరించుకున్నారు. దివ్యాంగులకు ఉచిత సహాయ పరికరాల పంపిణీప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా, శిశు, దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ దివ్యాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో, గ్లోబల్ గ్రీన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, సంగారెడ్డి వారి సహకారంతో సుమారు రూ.13.10 లక్షల విలువ గల బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్లు, బ్యాటరీ ఆటోలను దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మొత్తం 21 బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్ల యూనిట్లు, ఒక బ్యాటరీ ఆటోను దివ్యాంగులకు అందజేశారు. దివ్యాంగులు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు సహాయ పరికరాల పంపిణీ దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం, వివిధ సంస్థల సహకారంతో అర్హులైన దివ్యాంగులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, అదనపు కలెక్టర్ సంగీత, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

వికారాబాద్, సెప్టెంబర్ 17, వార్త దిపీక న్యూస్ :

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ నారా'ం మేహార్తి, జిల్లా అధికారులతో పాటు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.




అనారోగ్యంతో బాధపడుతున్న ఆంజనేయులు గౌడ్‌కు ఎమ్మెల్యే పరామర్శ

సంగారెడ్డి, సెప్టెంబర్ 17, వార్త దిపీక న్యూస్ :

ఇటీవల అనారోగ్యానికి గురైన మరెపల్లి ఆంజనేయులు గౌడ్‌ను సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పరామర్శించారు. అంజనేయులు గౌడ్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆయనను కలిసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అంజనేయులు గౌడ్ కుటుంబ సభ్యులతో కూడా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడి ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మల్ల గౌడ్, అంజి రెడ్డి, అరవింద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్యాం రావు, ధనగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





రాంమందిర్ గణపతి వేడుకల్లో అలరించిన సంగీత విభావరి

భక్తి గీతాలు ఆలపించిన సినీ నేపథ్య గాయకులు

భజన పాటలు పాడిన జగ్గారెడ్డి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి రాంనగర్ రామ్ మందిర్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బుధవారం రాత్రి ఘనంగా సంగీత విభావరి నిర్వహించారు. ప్రముఖ సినీ నేపథ్య గాయకులు భక్తి గీతాలు ఆలపించి భక్తులను అలరించారు. అంతకుముందు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గణపతి మండపంలో డోలక్ వాయిస్తూ భజన పాటలు పాడారు. ఓవైపు భక్తి గీతాలు మరోవైపు భజన పాటలతో రామ్ మందిర్ ప్రాంతం మార్మోగింది. గురువారం తెల్లవారుజాము వరకు ఈ సంగీత విభావరి కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, జయా రెడ్డి పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

తాండూర్, సెప్టెంబర్ 17, వార్త దిపీక న్యూస్ :

నా భూమి నా జలం చైవా నతేజో నచవాయవః నచ బ్రహ్మానచ విష్ణు నచ నక్షత్ర తారకః సర్వ శూన్య నిరాంభం స్వయంభూ విశ్వకర్మ నమః.! భూమి, జలము,వాయువు,ఆకాశము నక్షత్రాలు, బ్రహ్మ, విష్ణు , అంతా శూన్యమే, స్వయంభుగా విశ్వకర్మ నే అవతారము అనేదిదీని అర్థం. గురువారం విశ్వకర్మ జయంతి సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి గుట్ట ప్రాంతంలో గత ఎనిమిది సంవత్సరాల నుండి విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ రావడం జరుగుతుంది. స్వామివారి పతాకావిష్కరణ, గణపతి, గౌరీ పూజ, పుణ్యా వాచన,నవగ్రహ పూజ, విశ్వకర్మ యజ్ఞము నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా తాండూర్ లో ఉన్న ప్రముఖ నాయకులు వ్యాపారవేత్తలు విశ్వకర్మ బంధువులు భగవానుని సందర్శించడం జరిగింది. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నీరజ బాల్ రెడ్డి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు ఇక్కడ ఆలయ నిర్మాణానికి తన వంతు సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ మాజీ మంత్రి పట్నం.మహేందర్ రెడ్డి విచ్చేసి వారి ఆధ్వర్యంలోనే ఇక్కడ ఈ ఆలయ నిర్మాణానికి భూమిని ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు ఆలయ నిర్మాణానికి తన వంతు సహకరిస్తానని హామీ ఇచ్చారు. కాబట్టి ప్రతి సంవత్సరము వారు ఇక్కడ విచ్చేసి ఆ విశ్వకర్మ అనుగ్రహాన్ని ఆశీర్వచనాన్ని పొందడం జరుగుతుంది అన్నారు. వారితోపాటు కరణం పురుషోత్తం, మాజీ మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమళ, బిసి కన్వీనర్ రాజకుమార్, వ్యాపారవేత్త శంకర్ యాదవ్ గారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని మహా ప్రసాదాన్ని స్వీకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని నిర్వాహకులు పాండురంగ చారి, పులింద్ర చారి,లక్ష్మణాచారి తెలిపారు.







ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థులకు వైద్యం అందించాలి

సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు పైతర సాయికుమార్

మునిపల్లి, సెప్టెంబర్ 17, వార్త దిపీక న్యూస్ :

మండల పరిధిలోని పెద్దలోడి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం ఫుడ్ పాయిజన్ అస్వస్థతకు గురైన విద్యార్థులను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మాజీ జెడ్పీటీసీ పైతర మీనాక్షిలు పరామర్శించారు. సంగారెడ్డి, సదాశివపేట ప్రభుత్వఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, హాస్పిటల్ సూపర్డెంట్ మురళీకృష్ణ, మునిపల్లి ఎంఈఓ హాస్పిటల్ లో కలిసి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం, అవసరమైన అన్ని చికిత్సా సౌకర్యాలు వెంటనే అందించాలని వారు వైద్య అధికారులను కోరారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు సూచించారు. ఘటనకు కారణాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



ఘనంగా కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ

సంగారెడ్డి సెప్టెంబర్ 17, వార్త దిపీక న్యూస్ :

పట్టణంలోని ప్రముఖ జూనియర్ కాలేజీలో ఒకటైన శ్రీ తేజ జూనియర్ కాలేజ్ లో ఫ్రెషర్స్ పార్టీనీ జి ఆర్ కే ఫంక్షన్ హాల్ లో రంగ రంగ వైభవంగా ఆనంద డోలికల మధ్య శ్రీ తేజ కళాశాల విద్యార్థులు నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ కృపానిధి, ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్ తపస్విని, డైరెక్టర్ కం వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్ గౌడ్, అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థు లు పాల్గొని విందు వినోదాలతో ఉత్కంఠ భరిత స్ఫూర్తిదాయక ఉపన్యాసాలతో విద్యార్థుల మ్యూజిక్ డాన్స్ లతో కనువిందు చేశారు.



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984